A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 155 బుధవారం 03 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

# ఈనెల4న కాంగ్రెస్ లో షర్మిల చేరికకు ముహూర్తం ఫిక్స్..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 02:

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికలకు మరో మూడు నెలల సమయం మాత్రమే ఉండటంతో ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేన అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో వార్త సంచలనం రేపుతోంది. వైఎస్సార్టీపీ చీఫ్, సీఎం జగన్ సోదరి షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు తీసుకుంటారని పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో కనుమరుగైన కాంగ్రెస్.. కర్నాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విజయంతో ఆంధ్రప్రదేశ్‌పై ఫోకస్ పెట్టింది.

గతంలో పాలించిన రాష్ట్రంలో మళ్లీ యాక్టివ్ అయ్యేందుకు హై కమాండ్ దృష్టి పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్ షర్మిలకు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పజెప్పాలని కాంగ్రెస్ హై కమాండ్ యోచిస్తోంది. షర్మిలకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే.. వైఎస్‌పై ఉన్న సానుభూతి, అభిమానం కలిసి వస్తాయని హై కమాండ్ ఆలోచన. అయితే, మరో రెండు, మూడు రోజుల్లో షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా డిక్లేర్ చేస్తూ ఏఐసీసీ నుండి అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు టాక్. ఈ క్రమంలో వైఎస్ షర్మిల ఢిల్లీ పర్యటన ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తుంది.

ఈ నెల 4వ తేదీన వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. అదే రోజు వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు సుమారు మరో 40 మంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు టాక్. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో షర్మిల వైఎస్సార్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని ప్రయత్నం చేశారు. కానీ, తెలంగాణ కాంగ్రెస్ లోని ఓ



వర్గం షర్మిల ఎంట్రీని అడ్డుకోవడంతో చివర్లో విలీనం ఆగిపోయింది. అయినప్పటికీ, షర్మిల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వంలో షర్మిలకు కీలక పదవి ఇస్తారని వార్తలు వినిపించాయి. కానీ, ఏపీలో మరికొన్ని నెలల్లో ఎన్నికలు ఉండటంతో ఆమె సేవలను అక్కడ వినియోగించుకోవాలని హై కమాండ్ ప్లాన్ చేస్తోంది.

# అంగన్వాడీలు ఈ నెల 5 వ తేదీలోగా విధులకు హాజరు కావాలని హెచ్చరిక.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 02:

అంగన్‌వాడీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. సమ్మె పేరుతో విధుల కానీ వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ఈ నెల 5వ తేదీ లోపు విధులకు హాజరుకాకుంటే యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించింది. విధులకు హాజరుకానీ అంగన్‌వాడీల వివరాలు సేకరించాలని సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం అల్టిమేటం జారీ చేయడంపై అంగన్‌వాడీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా, జీతాలు పెంచాలంటూ గత 20 రోజులుగా అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తోన్న విషయం తెలిసిందే.

ఇప్పటికే అంగన్‌వాడీలు ప్రభుత్వంతో ఓసారి చర్చలు జరపగా.. అవి విఫలం అయ్యాయి. అంగన్వాడీలు మళ్లీ సమ్మె బాటపట్టారు. దీంతో రాష్ట్రంలోని బాలింతలు, గర్భిణీలు, శిశువులు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో విధులకు హాజరుకావాలని ప్రభుత్వం ఇవాళ అల్టిమేటం జారీ చేసింది.

# సార్వత్రిక ఎన్నికలకోసం రాష్టానికి రానున్న సీఈసీ బృందం.





ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి02: సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మరోమారు ఏపీ అధికారులతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా నెల ఈనెల 9, 10 తేదీల్లో సీఈసీ బృందం రాష్టానికి రానుంది.

సీఈసీ రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్ గోయెల్ కూడా రాష్టానికి వచ్చే అవకాశముంది. ఏపీ సీఎస్, డీజీపీ సహా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఈ బృందం సమావేశం కానుంది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పన, ఓటర్ల జాబితాలో మార్పులు, అవకతవకల అంశం, ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెక్‌పై మరోమారు సమీక్షించనున్నారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేకంగా సమీక్షించనున్నట్టు సమాచారం. అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణా, చెక్‌పోస్టుల ఏర్పాటు, శాంతిభద్రతల అంశంపై చర్చించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణతో సంబంధం ఉన్న అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

# నేడు జగన్‌ను కలవనున్న షర్మిల.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 02:

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రేపు అన్న, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో భేటీ అయ్యే అవకాశముంది. ఇప్పటికే ఆ మేరకు అపాయింట్ మెంట్ ఫిక్స్ అయినట్లు సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఇడుపుల పాయ నుంచి తాడేపల్లి చేరుకుని వైఎస్ షర్మిల.. సీఎం జగన్ తో భేటీ కాబోతున్నారు. అనంతరం తాడేపల్లి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత పీసీసీ చీఫ్ పదవితో పాటు మరికొన్ని కీలక హామీలు తీసుకున్న వైఎస్ షర్మిల రేపు ఢిల్లీ బయలుదేరి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. జనవరి 4న అంటే ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఢిల్లీలో ఆమె కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. అక్కడే



వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించబోతున్నారు. ఇవాళ వైఎస్సార్టీపీ భేటీ నిర్వహించిన షర్మిల.. ఆ మేరకు తన అనుచరులకు క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మలి విడతగా అన్న వైఎస్ జగన్ ను కలిసేందుకు షర్మిల సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే సీఎం జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి ద్వారా షర్మిలకు రాయబారం పంపినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్లాన్ ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇప్పటికే సిద్ధమైన చెల్లెలికి సీఎం జగన్ ఏదైనా సూచనలు చేస్తారా లేక వద్దని వారిస్తారా, లేక కాంగ్రెస్ లో చేరిక తర్వాత వ్యవహరించాల్సిన తీరుపై గైడ్ చేస్తారా అన్నది తెలియరాలేదు. ఇప్పటివరకూ అయితే వైసీపీ నేతలు షర్మిల విషయంలో మౌనం పాటిస్తున్నారు.

# పవన్ పైకి జగన్ రెండు బ్రహ్మాస్త్రాలు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 02:

గత ఎన్నికల్లో కాపుల మద్దతు జగన్ పొందగలిగారు. చంద్రబాబు పై ఉన్న కోపాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవడంలో జగన్ సక్సెస్ అయ్యారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్ల రద్దు, కాపులకు తగినంత ప్రాధాన్యత లేకపోవడం తదితర కారణాలతో ఆ వర్గం అధికార పార్టీకి దూరమైంది. దీంతో కాపు సామాజిక వర్గం పవన్ వైపు పూర్తిగా టర్న్ అయ్యింది. దీంతో టీడీపీకి లాభం చేసే అంశం అవుతుందని ఒక అంచనా ఉంది. ఈ తరుణంలో దానికి విరుగుడుగా.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ వ్యూహాలు పన్నుతున్నారు. వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

కాపుల్లో పట్టు ఉన్న నాయకులను తన వైపు తిప్పుకునేందుకు జగన్ పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా కాపు ఉద్యమ మాజీ నేత ముద్రగడ పద్మనాభం, వంగవీటి రాధాకృష్ణ లను వైసీపీలోకి రప్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ముద్రగడ పద్మనాభం తనవైపు తిప్పుకోగలిగారు. వంగవీటి రాధా తో సైతం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఇద్దరు నేతలను వైసీపీలోకి రప్పిస్తే కాపులు పవన్ వైపు వెళ్లకుండా అడ్డుకట్ట వేయవచ్చని ఒక అంచనాకు వచ్చారు. ప్రస్తుతం వైసీపీ కీలక నాయకులు ఈ ఇద్దరి నేతలను ఎలాగైనా వైసీపీలోకి రప్పించేందుకు కీలక చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ముద్రగడ పద్మనాభం ఇటీవల రాజకీయ కార్యకలాపాలను ప్రారంభించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అనుచరులు, అభిమానులకు సమాలోచనలు జరిపారు. రాజకీయ భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కిర్లంపూడిలోనే ముద్రగడ నివాసం అభిమానులతో కిక్కిరిసినట్లు సమాచారం. త్వరలో ముద్రగడ రాజకీయ నిర్ణయం తీసుకోనున్నారని.. ఆయన ఎన్నడూ రాజకీయాలకు దూరం కాలేదని ఆయన కుమారుడు మీడియాకు స్టేట్మెంట్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలో ఆయన వైసీపీలో చేరడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. వంగవీటి రాధాకృష్ణను సైతం వైసీపీలోకి రప్పించేందుకు జగన్ చాలా రకాలుగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వైసిపి ఆవిర్భావం తర్వాత



రాధాకృష్ణ జగన్ వెంట నడిచారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ టికెట్ ఇవ్వకపోవడంతో రాధాకృష్ణ టిడిపిలోకి జంప్ అయ్యారు. కానీ టిడిపి అధికారంలోకి రాకపోవడంతో కొద్దిరోజుల పాటు సైలెంట్ అయ్యారు. ఇటీవల టిడిపి కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. అయితే వైసీపీలోకి వస్తే సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని.. కోరుకున్న అవకాశాలు ఇస్తామని ఎంపీ మిధున్ రెడ్డి ద్వారా జగన్ రాయభారం పంపినట్లు తెలుస్తోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా రాధాకృష్ణ పెద్దగా మొగ్గు చూపడం లేదని సమాచారం. ఇప్పటికే తరచూ పార్టీలు మారడం, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అందుకే వైసిపి ఆఫర్లను పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఎంపీ మిధున్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ రాధాకృష్ణ గురించి పెద్ద ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే కాపుల ద్వారా తనకు జరిగే నష్టాన్ని నియంత్రించేందుకు ఆ ఇద్దరు నేతలను తన వైపు తిప్పుకునేందుకు జగన్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ కు గట్టి దెబ్బ చూపాలని భావిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జగన్ పాలనలో విశాఖ అఘాయిత్యాలకు క్యాపిటల్గా మారింది. లోకేష్ ఫైర్!!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 02:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి అధికారం చేపట్టాలని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ వర్సెస్ టీడీపీ అన్నట్టు రాష్ట్రంలో రాజకీయం సాగుతుంది. ఇక జగన్ సర్కార్ పై టీడీపీ అధినేత చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిత్యం టార్గెట్ చేస్తున్నారు.

వైసీపీ పాలనలో నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయని నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా విశాఖలో బాలికపై 10మంది గ్యాంగ్ రేప్ చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. బాలికను విశాఖ నుండి తీసుకెళ్ళి వేరు వేరు ప్రాంతాల్లో బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో కేసును దిశకు పోలీసులకు ట్రాన్స్ ఫర్ చేశారు పోలీస్ కమిషనర్. ఈ ఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టారు. అయితే ఈ ఘటనపై నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. జగన్ పాలనపై నిప్పులు చెరిగిన నారా లోకేష్ పాపాల పాలకులు ప్రశాంతమైన విశాఖ పాలిట శాపంగా మారారని విమర్శించారు . రాజధాని చేస్తామని విశాఖ నగరాన్ని నేరాలు-ఘోరాలకి అడ్డా చేశారని నారా లోకేష్ టార్గెట్ చేశారు. విశాఖలో బాలికపై గ్యాంగ్ రేప్ రాష్ట్రంలో భయానక పరిస్థితులకు అద్దం పడుతోందని నారా లోకేష్ పేర్కొన్నారు . సీఎం ఇంటిపక్కనే యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నేటివరకూ నిందితుడ్ని పట్టుకోలేదని విమర్శించారు. టిడిపి పాలనలో ఆర్థికరాజధానిగా విశాఖని ప్రమోట్ చేశామని గుర్తు చేసిన లోకేష్ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. వైసీపీ విశాఖని అఘాయిత్యాలకి క్యాపిటల్ చేసిందని పేర్కొన్నారు . రాక్షస పాలనలో రక్షణలేని బాలికలు, మహిళలకు మీ కుటుంబసభ్యుడిగా నాదో వినతి అంటూ పేర్కొన్న లోకేష్ మూడు నెలల పాటు జాగ్రత్తగా ఉండండి. నేరగాళ్ల రాజ్యం అంతం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రభుత్వం వస్తుంది, మీ రక్షణ బాధ్యత తీసుకుంటుందని లోకేష్ పేర్కొన్నారు.



# అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా 22వ రోజు సైకిల్ యాత్ర.

ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 02:
పాణ్యం మండలం లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్ లో అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న 12వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా ఎంపీడీవో ఆఫీస్నుండి బస్టాండ్ సెంటర్ వరకు సైకిల్ యాత్ర చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నంద్యాల జిల్లా అధ్యక్షులు శోభరణి గారు పాల్గొన్నారు.అంగన్వాడి వర్కర్స్ హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ. అధ్యక్షత నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడుగద్దల సామెలు, టీ సోమన్న పాల్గొన్నారు.కార్యదర్శి కె భాస్కర్ హాజరై వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అంగన్వాడీల22 రోజుల నుండి సమ్మె చేస్తున్న సమస్యలు పరిశించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా దుర్మార్గంగా వ్యవహరిస్తూ అంగన్వాడి సెంటర్లను సచివాలయ సిబ్బందితో ఐకెపి వాళ్ళతో నడపాలని నిర్ణయించడం అన్యాయమని పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు తాళాలు బద్దలు కొడితే సెంటర్లు నడవవని టీచర్లు ఆయాలు ఉంటేనే సెంటర్లో నడుస్తాయని జ్ఞానోదయం ప్రభుత్వానికి త్వరలో బోధపడుతుందని అన్నారు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక దశలవారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఇంతవరకు పరిష్కారం చేయలేదని అందుకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెబాట పట్టడం జరుగుతుందని అన్నారు న్యాయమైన డిమాండ్లు అంగనవాడి లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలుపెంచాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజుయూటీ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 50 లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్ ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని అంగన్వాడీ పిల్లలకు అమ్మ ఒడి యూనిఫామ్ ఇవ్వాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెన్ చార్జిపెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని 2017 నుండి పెండింగ్ లో ఉన్న పీఏ బిల్లులు ఇవ్వాలని



లబ్ధిదారులకు న్యాయమైన ఆహారాన్ని సరఫరా చేయాలని ఆయిల్ కందిపప్పు పెంచాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని సర్వీస్ లో ఉండీ చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలిని.బీమా అమలు చేయాలని ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయని యెడల అంగన్వాడీల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగనవాడి టీచర్ ఆయాలు సిఐటియు మండల కార్యదర్శి కే భాస్కర్ .విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్ వెంకటమ్మ .స్వరూప మరియమ్మ .ప్రభాతమ్మ లలితమ్మ . అనసూయ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లేని వాసులకు పునరావాసం కల్పించిన తర్వాతనే ఖాళీ చేయించాలి.

**-మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:
నంద్యాల జిల్లా కేంద్రంలో బొగ్గులైన్ నిర్వావాసితుల ఇండ్లను అధికారులు కూల్చడం జరిగింది అయితే నాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అందుకు వ్యతిరేకస్తూ నిరసన వ్యక్తం చేశారు.నాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ముందుగా నిర్వాసితులకు పునరావాసం కల్పించి వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే బొగ్గులైన్ వాసులను అక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.అందుకు ప్రభుత్వం స్పందిస్తూ అర్హులైన బొగ్గు లైన్ వాసులకు ఇదివరకే పట్టా పంపిణీ చేశారు కాగా నిన్న జిల్లా అధికారులు ఆటోలలో మైకుల సహాయంతో ఈనెల జనవరి మూడో తారీఖున బొగ్గులైన్ నివాసులు కచ్చితంగా ఖాళీ చేయాల్సిందిగా ఇకపై సమయం ఇచ్చేది లేదంటూ తేల్చారు.
ఈ సందర్భంగా ఈనెల మూడవ తారీఖున వాసులను ఖాళీ చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంను ఆపాలని బొగ్గులేని నిర్వాసితులకు ముందుగా పునరావాసం కల్పించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించ్చి,ఇంకా కొంత మందికి పట్టాలు రానివారికి పట్టాలు మంజూరు చేసి లోన్స్ మంజూరు చేయించి తర్వాతనే వారిని తరలించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని నీ నంద్యాల తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి విషయాన్ని వివరించారు.భూమా మాట్లాడుతూ...బొగ్గులైన్ నివాసితులకి మౌలిక సదుపాయాలు,సరైన పునరావాసం కల్పించకుండా అక్కడ నివసించే వారిని కాళీ చేయించవదని,కొంతమందికి పట్టాలు మంజూరు కానివారికి పట్టాలు మంజూరు చేసి లోన్స్ ఇవ్వాలని



వారికి తగిన న్యాయం చేసిన తరువాతనే సామరస్యంగా కాళీ చేయించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది.బొగ్గలైన్ నివాసితులకి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి జె వి మనోహర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి,రాంపల్లె రామిరెడ్డి,జయ ప్రకాష్,అమిదెలా చందు,మద్దిలేటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాయలసీమ హక్కులు అడిగితే అక్రమ అరెస్టులా..??

**-రాయలసీమ ఉద్యమనేత బొజ్జ దశరథ రామిరెడ్డి అక్రమ అరెస్టు అప్రజాస్వామికం.**

**-రవికుమార్, రాష్ట్ర ఆర్వీపీఎస్ అధ్యక్షులు**

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 2:
నగరంలోని ఏ క్యాంపులో గల రాయలసీమ విద్యార్థి పోరాట సమితి కార్యాలయంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి, రాయలసీమ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, ఆర్వీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నంద్యాల నగరంలో రాయలసీమ ఉద్యమ నాయకుడు బొజ్జ దశరథ రామిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. 2016లో రాయలసీమ నీటి హక్కుల పోరాటంలో భాగంగా సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపాట్టాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి, రాయలసీమ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారని సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కోరుతూ ప్రతి సంవత్సరం రాయలసీమ సంఘాలు అనేక కార్యక్రమాలు,శాంతియుత నిరసనలు చేస్తున్న సిద్దేశ్వరం అలుగు నిర్మాణం రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం రాయలసీమ నీటి అవసరాలు పట్టని ప్రభుత్వాలు రాయలసీమ హక్కులు అడిగిన నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడమేమిటని వారు ప్రశ్నించారు గత ప్రభుత్వంలో రాయలసీమ హక్కుల పోరాటాలలో పాల్గొని మద్దతు తెలిపిన వైసీపీ నాయకులు ఇప్పుడు అవే హక్కుల అడిగితే ఉద్యమకారులను ఇబ్బందులకు గురిచేయడమన్నది మంచి చర్య కాదన్నారు.తక్షణమే రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డిని విడుదల చేసి గతంలో అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో గూడూరు సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బొజ్జ దశరథ రామిరెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం.

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:
2016లో కేసును తిరగతోడి బొజ్జ దశరథ రామిరెడ్డిని అరెస్ట్ చేసి, జైలుకు పంపడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు.2016 లోని పాత కేసును తిరగతోడి బొజ్జా దశరదరామి రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి, జైలుకు పంపటం దుర్మార్గం. దశరథరామిరెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. రాయలసీమ సాగునీటి సాధన కోసం ఉద్యమిస్తున్న బొజ్జ దశరథ రామిరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. గత 12 సంవత్సరాలుగా రాయలసీమ నీటి హక్కుల కోసం బొజ్జా దశరథరామిరెడ్డి అనేక పోరాటాలు సాగించారు.అధికారం చేపట్టిన వెంటనే రాయలసీమకు సంపూర్ణంగా సాగనీరు, తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పారు. రాయలసీమలో ప్రాజెక్టుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారటానికి జగన్మోహన్ రెడ్డి వైఖరే కారణం.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయిస్తూ, బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గం. ప్రజాతంత్ర వాదులంతా బొజ్జా దశరథ రామిరెడ్డి అరెస్టును ఖండించాలని కోరుతున్నాం.

# వైయస్ నగర్ ప్రజలకు తాగునీరు అందించిన బుగ్గరాముడు.


ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:



నంద్యాల పట్టణం లోని వైయస్సార్ నగర్ (38వ)వార్డు నందు గత 3రోజులుగా మంచి నీరు రానందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న వైయస్సార్ నగర్ టిడిపి నాయకులు తాటికొండ బుగ్గరాముడు మానవతా దృక్పథం చాటుకొని తన వంతు బాధ్యత వహించి మంచి నీటి వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటి ని ప్రజలకు అందిచడం జరిగింది.
ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు వాటర్ ట్యాంక్ నందు లోపమును పరిశీలించి సమస్యను పరిష్కరించి ప్రజలు తాగడానికి నీరు అందించాలని కోరారు. ప్రజలతో మాట్లాడుతూ నూతన సంవత్సరమున మంచి నీటి కొరత రావడం చాలా బాధాకరమని తెలిపారు.వైయస్సార్ నగర్ లో ఉండే ప్రజలందరూ తమ రక్తసంబంధీకులుమరియు బంధుమిత్రులతో కలిసి కొత్త సంవత్సరంలో సంతోషంగా ఉండాల్సింది పోయి నీటి కొరత వలన ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ఇంకా మున్సిపాలిటీ వారు ఈ పన్నిలో ఆలస్యం చేస్తారేమో అన్ని ఎటువంటి పరిస్థితి లో బాధ పడవద్దు.ఎన్ని రోజులు నీళ్లు ఇవ్వక పొయ్యిన అన్ని రోజులు ప్రజలు ఇబ్బంది పడకుండా మంచి నీళ్లు తెప్పిస్తాను అని బుగ్గరాముడు తెలియచేశారు.ప్రజలు మంచినీటినందించిన టిడిపి నాయకులు బుగ్గ రాముడు మానవత కలిగిన నాయకులు. తమ ఇంటి వారీగా ఉంటూ అన్నము పెట్టడం.బట్టలు పంచడం కావచ్చు పేదప్రజలకు చేయూత ఇవ్వడము లాంటి ప్రతి కార్యములలో మమ్మలిని బలపరుచుకుంటున్న నాయకుడే మా బుగ్గరాముడు. వచ్చే ఎన్నికలలో తమ ఓట్లను 38వ వార్డుకు సంబంధించి బుగ్గరాముడు అన్న గుర్తుకు ఓటేసి గెలిపించుకుంటామని ప్రజలు మాట్లాడారు.

# రాయలసీమ ఉద్యమ నేత బొజ్జా దశరథరామిరెడ్డి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:



రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుకు బొజ్జా దశరథరామిరెడ్డిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి ఆత్మకూరు కోర్టులో హాజరు పరచగా ఆత్మకూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బొజ్జా దశరథరామిరెడ్డికి పది రోజులు జుడిషియల్ రిమాండ్ కు ఆదేశించారు. దీనితో పోలీసులు దశరథరామిరెడ్డిని కస్టడీలోకి తీసుకుని నందికొట్కూరు సబ్ జైలుకు తరలించారు. ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుతోట రాజశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్ ల ఆద్వర్యంలో రైతులు , రాయలసీమ సాగునీటి సాధన సమితి, రైతులు పోలీసు వాహనానికి అడ్డుపడి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ రాయలసీమ ఉద్యమ నాయకుడు బొజ్జా దశరథరామిరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసారని, రాయలసీమ కు సాగు, త్రాగునీరు అడిగితే అరెస్ట్ చేయడం అన్యాయమని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.పోలీసులు రైతులను అతికష్టం మీద ప్రక్కకు నెట్టివేసి దశరథరామిరెడ్డిని నందికొట్కూరు సబ్ జైలుకు తరలించారు.

# శ్రీశైలం అగ్ని ప్రమాద వ్యాపార సముదాయాల వారికి 56 లక్షల రూపాయల భారీ సాయాన్ని అందించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జనవరి 02:
గత సంవత్సరం ఆగస్టు 30 వ తారీఖు రాత్రి శ్రీశైలం దేవస్థానంలో గల వ్యాపార సముదాయాలలో 14 షాప్స్ లలో భారీ అగ్ని ప్రమాదం జరిగి వ్యాపారస్తులకు తీవ్ర నష్టం జరిగిన విషయం విదితమే, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అగ్ని ప్రమాదం తెలియగానే జరిగిన సంఘటన ప్రదేశాన్ని నాడు ఎమ్మెల్యే వ్యాపార సముదాయాలను పరిశీలించి చలించి నాడు తన సొంత డబ్బుని షాప్ కి 20 వేల రూపాయలు అందించారు,అంతే కాకుండా ఈ విషయం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తెలియజేసి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఈ విషయం గురించి ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వ్యాపారస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎంకి వివరించి వ్యాపారస్థులను ఆదుకోవాలని విన్నవించగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం వ్యాపార సముదాయాల అగ్ని ప్రమాద బాధితులకు 56 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని చెక్కులు జారీ చేశారు.నేడు నంద్యాల పట్టణంలో గల పద్మావతి నగర్ శ్రీశైలం వైస్సార్సీపీ కార్యాలయం నందు శ్రీశైలం అగ్ని ప్రమాద వ్యాపారస్థులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చెక్కులు అందించారు.అనంతరం శ్రీశైలం వ్యాపారస్థులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన మాకోసం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తన సొంత డబ్బు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం నుండి 56 లక్షల రూపాయల సహాయాన్ని అందించడం మా జీవితంలో మరిచిపోలేని విషయమని మా జీవితాంతం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు.

# టెలీకాం అడ్వైసరీ కమిటీ సభ్యులుగా తాడి రామకృష్ణ రెడ్డి నియామకం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:



ఉమ్మడి కర్నూలు జిల్లా టెలీకాం డిపార్ట్మెంట్ అడ్వైసరీ కమిటీ సభ్యునిగా బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు తాడి. రామకృష్ణ రెడ్డి ని మినిస్ట్రీ అఫ్ టెలీకామ్యూనికేషన్ ద్వారా నామినేటెడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కేంద్ర మరియు రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు మరియు సెంట్రల్ మినిస్ట్రీ అఫ్ టెలీకామ్యూనికేషన్ డిపార్ట్మెంట్ మెంట్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై ఉర్దూ భాషను అమలు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:
ప్రభుత్వ కార్యాలయాలపై ఉర్దూ భాష ను అమలు చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ కి వినతి పత్రం అందించిన ఎస్డి పి ఐ నాయకులు.ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికార భాష అయిన ఉర్దూ భాషను ప్రకటించి దాదాపుగా 18 నెలలు అవుతున్న ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై పేర్లు ఉర్దూలో భాషలో పెట్టకపోవడం మైనార్టీలకు మరియు ఉర్దూ భాష మాట్లాడే వారికి మరీ చదివేవారికి సీఎం జగన్మోహన్ రెడ్డి మోసపూరిత వాగ్దానము చేయడమేనని తెలియజేశారు. నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు హనీఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికార భాషగా ప్రకటించడం జరిగింది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మైనార్టీలు ఉన్న జిల్లాలలో మన నంద్యాల జిల్లా ఒకటి ఉర్దూ భాష చదివే మరియు మాట్లాడే వారి సంఖ్య కూడా నంద్యాలలో చాలా ఎక్కువ అలాంటి మన నంద్యాల జిల్లాలో ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా ప్రకటించినప్పటి కూడా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లెక్క ఉండి కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు అయిన పోలీస్ స్టేషన్లు, ఎమ్మార్వో కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు మరియు ప్రభుత్వ పాఠశాలలతో సహా అనేక ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల పేర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికార భాష అయిన ఉర్దూ లో లేవని మా దృష్టికి వచ్చాయి.ప్రధానంగా తెలుగు మరియు ఆంగ్లంలో మాత్రమే ప్రదర్శించబడుతుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికార భాష అయిన ఉర్దూ భాష ప్రభుత్వ కార్యాలయాల పేర్లు లేకపోవడం ఒక రకమైన సామాజిక అన్యాయంగా పరిగణించబడుతుంది, ఎందుకంటే ఇది మన జనాభాలో గణనీయమైన భాగానికి అడ్డంకులు సృష్టించవచ్చు, ప్రజలకు అవసరమైన సేవలు మరియు సమాచారానికి అడ్డుకుంటుంది.కావున మా నంద్యాల జిల్లాలోని



ప్రభుత్వ సంస్థల బోర్డులపై తెలుగు, ఇంగ్లీషు భాషలతో పాటు ఉర్దూ భాషలో కూడా ప్రభుత్వ కార్యాలయాల పేర్లు ఉండేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ అధికార భాష అయిన ఉర్దూ భాషకు న్యాయం చేసినట్టు ఉంటుంది మరియు ఉర్దూలో చదివే జిల్లా ప్రజలకు కూడా వారి యొక్క సమాచారం ప్రభుత్వ కార్యాలయాల ద్వారా తెలుసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు.

# ఉద్యమ నేతల్ని జగన్ జైళ్ల పాలు చేస్తున్నాడు.

**-టిడిపి -నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జి ఎన్.ఎమ్.డి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి02:
ఉద్యమ నేత రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డిని అరెస్ట్ చేయడం చాలా తనని చాలా ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ..జగన్ నియంతలా వ్యవహరిస్తున్నాడని సాగునీటి కోసం పోరాటం చేస్తున్న వారిని కూడా వదలకుండా ఎప్పుడో ఏడేళ్ల క్రితం సంగమేశ్వరం వద్ద సిద్దాపురం అలుగు,ప్రజా శంకుస్థాపన చేపట్టిన అంశంలో బొజ్జా దశరథ రామిరెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం తగదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి జగన్ తన ప్రభుత్వంలో ఎవరిని బ్రతకనిచ్చే పరిస్థితులు లేవని రాచరికాపాలన ఎక్కువ కాలం కొనసాగదని గొంతెత్తిన ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులు బనాయించడం ఏమిటని ప్రశ్నించారు బొజ్జా దశరథ రామిరెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ముస్సిపల్ చైర్మన్ వార్డులో అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు.. ఇంటింటా ఆశీర్వచనాలు.!







ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 29 వార్డు నివర్తిపురం కొలిమి పేటలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, వార్డు ఇంచార్జ్ జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు వైయస్సార్ ప్రభుత్వంలో కలిగిన మేలును ఇంటింటా ప్రజలకు వివరించి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని ప్రజల ఆశీర్వదిస్తున్నారు. ఇంతగా లబ్ధి ఇదివరకెన్నడూ లేదన్న అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ముళ్లుఅడుగడుగునా ఆత్మీయ పలకరింపులు.. ఇంటింటా ఆశీర్వచనాలు.. ఎదురేగి స్వాగతాలు.. అందరి నోటా ప్రశంసల మధ్య పండగ వాతావరణంలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంప్రారంభమైంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరించి.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. అలాగే 82 లక్షల రూపాయలతో సీసీ రోడ్స్ డ్రైనేజీలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభమైన రోజు నుండి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడంతో.. 'ప్రజలకు ఇంత మంచి చేశాం అని సగర్వంగా కాలరెగరేసి చెప్పే పరిస్థితిని సీఎం వైఎస్ జగన్ మాకు కల్పించారు అని ముఖ్యమంత్రి జగన్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేని రీతిలో ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ఆ ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మూడేళ్లలోనే 99 శాతం అమలు చేశామని గుర్తు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని చెప్పారు.ఇంటి స్థలాల పంపిణీ మొదలు.. పిల్లలకు ఇంగ్లిష్ మీడియంలో చదువులు చెప్పించే వరకు.. జిల్లాల పునర్ వ్యవస్థీరణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వీటన్నింటిపై న్యాయస్థానాల్లో కేసులు వేసి అడ్డుకుంటున్నటీడీపీ..దుష్ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియా వ్యవహార శైలినీ ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు దేవుడి దయ, మీ అందరి చల్లని చూపులతో మంచి చేశామని.. ఇక ముందు కూడా ఇంకా మంచి చేస్తామని, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.వార్డు వైసిపి నాయకులు మహబూబ్ బాషా హుస్సేన్ వలి ,జలీల్ భాషా, షఫీ ఇక్బాల్, చిరూ, మౌలాలి, హుస్సేన్ బాషా,బాబు, పండు, వలి, ఖాసిం వలి, కరిముల్లా, హుస్సేన్ బాషా ,హుస్సేన్ హరుణ్ ,అలీ, రియాజ్ ,రషీద్, చాంద్ ,రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్స్ గంగిశెట్టి శ్రీధర్ ,పామ్ షావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, కౌ న్స లర్స్ కృష్ణ మోహన్, మజీద్, శాదిక్, తబ్రీజ్, మజీద్, తమిమ్,కలాం బాషా, మేష చంద్రశేఖర్ ,కో ఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, అమృత రాజ్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, పార్థుడు, దేవ నగర్ భాష, రహంతుల్లా, దండే సుధాకర్, సోమశేఖర్ రెడ్డి,టివి రమణ, అంజి,విజయ్ కుమార్ కారు రవికుమార్ దేవుని సిబ్బంది మున్సిపల్ అధికారులు వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# బొగ్గులైన్ వాసులకు పునారవాసం కల్పించాకే ఖాళీ చేయించాలి.

**-టిడిపి నంద్యాల నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 02:
నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్ ప్రాంత వాసులకు పునారవాసం కల్పించాకే ఖాళీ చేయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మాజీ మంత్రి నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్. రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్.న్యాయవాది తులసి రెడ్డి మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేనీ. దస్తగిరి.చింతల సుబ్బరాయుడు.అజ్మీర్ఈ సందర్భంగా టిడిపి నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల ఎంపీ ఎమ్మెల్యే బొగ్గులైన్ వాసుల జీవితాలతో అడుకుంటున్నారని మౌలిక సదుపాయాలతో సరైన పునారవాసం కల్పించకుండా రోడ్ల విస్తరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు బొగ్గులైన్ వాసులకు నచ్చజెప్పి సామరస్యంగా ఖాళీ చేయించాల్సిన బాధ్యత ఓట్లు వేయించుకున్న ఎంపీ ఎమ్మెల్యే తీసుకోవాలని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానికి కలిసి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు న్యాయవాది తులసి రెడ్డి మాట్లాడుతూ.. బొగ్గులైన్ వాసులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే హై కోర్టుకు ఆశ్రయిస్తామని హెచ్చరించారు.అదేక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ మాట్లాడుతూ.. బొగ్గులైన్ వాసుల ఎన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న సహనంతో ఉన్నారని ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వంపై విర్చుకుపడే రోజులు దగ్గరలో ఉన్నాయని అనుమతి లేకుండా కూలిచివేతలు ప్రారంభిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శులు ఎన్.ఎమ్.డి షాకిర్.సుహైల్ రానా.దూదేకుల సంఘం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ రాజేష్.అహమ్మద్ హుస్సేన్ మాండ్ల గుర్రాప్ప అలీ తదితరులు పాల్గొన్నారు?

# రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన జగన్

**-అబివృద్ధి పేరుతో విద్వంసం చేశారు - ఐదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు**

**-జగన్ పాలనపై మాజీమంత్రి అయ్యన్న విమర్శలు**

విశాఖపట్టణం,జనవరి2
జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అందుకే 14 నెలలు జగన్‌ని జైల్లో పెట్టారన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే సాగిందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడి ఎపిని ముందుకు తీసుకుని పోతే..దానిని ఇప్పుడు జగన్ తన ఐదేళ్ల పాలనలో పూర్తిగా నష్టపరిచారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. ఎన్నో అడుగులు పడ్డ ఎపిని జగన్ 20 ఏళ్ల వెనక్కి తీసుకుని వెళ్లారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా జగన్ అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్దాలు చెబుతున్నారని అంటూ మాజీ మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ.1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ.64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్దాలు చెప్పడం ఆయనకే చెల్లిందని అయ్యన్నపాత్రుడు విమర్శించారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయని విమర్శించారు.ఎన్నికల సందర్భంగా జగన్ అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్దాలు చెబుతున్నారని అంటూ మాజీ మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ.1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ.64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్దాలు చెప్పడం ఆయనకే చెల్లిందని అయ్యన్నపాత్రుడు విమర్వించారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయని విమర్శించారు.

# సుంకేశ్వరి లో అంబేద్కర్ విగ్రహ ప్రారంభమునకు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కు ఆహ్వానం




ఎమ్మిగనూరు జనవరి 2
నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఏడడుగుల విగ్రహ ఆవిష్కరణ ప్రారంభము 05-01-2024 వ తేదీన ప్రారంభకులుగా మంత్రాలయం శాసనసభ్యులు వై బాలనాగి రెడ్డి గారిని రాంపురం గ్రామం నందు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు, ఎమ్మెల్యే చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సుంకేశ్వరి గ్రామంలో భారీ ఎత్తున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవమునకు నియోజకవర్గంలో ఉండే కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ రావాలని అన్నారు,ఎమ్మెల్యే గారు కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆధ్వర్యంలో, ఆయన ఆశీస్సులతో కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సుంకే శ్వరీ గ్రామ పెద్దలు స్వామినాదం, పెద్ద బాలస్వామి, చిన్న అంతోని, పెద్ద అంతోని, చిన్న బాలస్వామి, ఏసన్న, శాంతరాజు, అడ్వకేట్ కిషోర్, దేవా, బాలరాజు మరియు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్, ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు




# దిశా సైడ్ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

ఇక అందరి దృష్టి ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న కల్కి 2898 పై ఉంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తాజాగా సలార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సంచలన విజయాన్ని నమోదు చేసిన విషయం తెల్సిందే. ఇక అందరి దృష్టి ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న కల్కి 2898 AD పై ఉంది ఈ సినిమా పాన్ ఇండియా మూవీ కాదు.. అంతకు మించి అంటూ చిత్ర యూనిట్ సభ్యులు మొదటి నుంచి చెబుతూ ఉన్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా దీపికా పదుకొనే నటిస్తోంది. మరో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటాని నటిస్తున్న విషయం తెల్సిందే. తాజాగా చిత్ర యూనిట్ సభ్యులు కల్కి 2898 AD షూటింగ్ ను దిశా పటాని ముగించింది అంటూ ప్రకటించారు. హీరోయిన్ కు సమానమైన పాత్రను దిశా పటాని పోషిస్తుంది. ఆమె పాత్ర సినిమాకు అత్యంత కీలకంగా ఉంటుంది అంటూ మేకర్స్ గతంలో ప్రకటించిన విషయం తెల్సిందే. సాంప్రదాయబద్ధమైన తెలుగు అమ్మాయి పాత్రలో దిశా పటానీని చూడబోతున్నామని కూడా సమాచారం అందుతోంది. ప్రభాస్ మరియు దిశా పటానీ కాంబో సన్నివేశాలు ఉంటాయా లేదా అనే విషయంలో మాత్రం మేకర్స్ నుంచి స్పష్టమైన క్లారిటీ లేదు. కానీ విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం దిశా పటానీ పాత్ర కథ లో కీలకంగా ఉంటుందట. ఈ సినిమా యూనివర్శిల్ సబ్జెట్ అయిన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందింది. సైన్స్ ఫిక్షన్ కథాంశంతో రూపొందిన ఈ సినిమా ను వైజయంతి మూవీస్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అమితాబచ్చన్ తో పాటు ఇంకా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు



# అరియానా.. నాన్ స్టాప్ గ్లామర్ స్ట్రోక్

దర్శకుడు రాంగోపాల్ వర్మ పక్కన ఏ అమ్మాయి కనిపించినా పాపులర్ కావడం మాత్రం ఖాయం. దర్శకుడు రాంగోపాల్ వర్మ పక్కన ఏ అమ్మాయి కనిపించినా పాపులర్ కావడం మాత్రం ఖాయం. అలా పాపులర్ అయిన అమ్మాయిల్లో అరియానా గ్లోరీ ఒకరు. యూట్యూబ్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఆర్‌జీవీని ఇంటర్వ్యూ చేసి మరింత పాపులారిటీ తెచ్చుకుంది. ఆ క్రేజ్ తో బిగ్ బాస్ లో ఛాన్స్ కొట్టేసి ఇంకాస్త ప్రజల్లో గుర్తింపు పొందింది. పైగా తన యాటిట్యూడ్ కూడా ప్రత్యేక ఇమేజ్ తీసుకొచ్చింది. బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకొచ్చాక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ వరుస ఫొటో షూట్ లతో రచ్చ రచ్చ చేస్తోంది. రోజు రోజుకూ గ్లామర్ డోస్ పెంచుతోంది. సిల్వర్ స్క్రీన్ పై రాణించాలని అనుకుంటోందో ఏమో.. అనసూయ, శ్రీముఖి లాంటి యాంకర్స్ తరహాలో అందాలు ఆరోబోస్తోంది. ఈ మధ్య బీచ్ లో ఆమె బికినీ ధరించి పెట్టిన ఫొటోలు ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. తాజాగా ఆమె బ్లాస్టింగ్ లుక్ లో కనిపించి అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆ ఓ రీసార్ట్ లో బ్రాలో దర్శనమిచ్చింది. బ్లాక్ బ్రా, కింద లెహంగా వేర్ ధరించి మతులు పోగొట్టింది. నాభి అందాలు ప్రదర్శిస్తూ.. ఒంపు సొంపులతో కుర్రాళ్ల మతి చెడగొట్టింది. మత్తుగా పోజులిస్తూ కుర్రకారు గుండెల్లో అలజడి రేపుతోంది. బొద్దుగా మారిన అరియానా తన అందంతో మరింతగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు లైక్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇంతటి చలిలో కూడా చెమటలు పట్టిస్తోందంటూ కామెంట్లు చేస్తున్నారు. ఆమె బాడీ పై నెటిజన్లు పలు రకాల కామెంట్స్ చేస్తున్నారు. అయినా తగ్గేదేలే అంటుంది ఈ బ్యూటీ గర్ల్. ఇదిలా ఉండగా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ను బాగానే ఎంజాయ్ చేసింది అరియానా. నాలుగైదు రోజులుగా వేడుకల్లో ఈ ముద్దుగుమ్మ సందడి చేస్తోంది. అందుకు సంబంధించిన ఫొటోలనూ పంచుకుంటోంది. తాజాగా మాత్రం బ్రాలో కనిపించి చలిలో చెమటలు పట్టించింది. ఇక అరియానా ప్రస్తుతం పలు బ్రాండ్స్ ను ప్రమోట్ చేస్తూ వస్తోంది. రీసెంట్ గా రోల్ రైడాతోనూ ఓ బ్రాండ్ ను ప్రమోషన్ లో పాల్గొంది. డాన్స్ తో అదరగొట్టింది. ప్రస్తుతం బుల్లితెరపై తెలుగు మీడియం స్కూల్ షోలో మెరుస్తోంది

# మృణాల్.. ఈ రేంజ్ లో క్లిక్కయితే..



ఇవి కాకుండా మరిన్ని అవకాశాలు మృణాల్ ని వెతుక్కుంటూ వస్తున్నాయి సీతారామం సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి మొదటి సినిమాతోనే నటిగా అందరికి చేరువ అయిన అందాల భామ మృణాల్ ఠాకూర్. బాలీవుడ్ లో ఇప్పటికే ఎస్టాబ్లిష్ హీరోయిన్ అయిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు సౌత్ పైన ఫోకస్ చేసింది. రీసెంట్ గా నేచురల్ స్టార్ నాని హాయ్ నాన్న మూవీతో సెకండ్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంది. విజయ్ దేవరకొండకి జోడీగా ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ మూవీలో చేస్తోంది. ఈ సినిమాపైన పాజిటివ్ బజ్ ఉంది. ఇవి కాకుండా మరిన్ని అవకాశాలు మృణాల్ ని వెతుక్కుంటూ వస్తున్నాయి. బుచ్చిబాబు, రామ్ చరణ్ సినిమాలో హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ ని తీసుకోవాలని అనుకుంటున్నారు. ఓ వైపు బాలీవుడ్ లో సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూనే సౌత్ లో మూవీస్ ని లైన్ అప్ చేస్తోంది. ఇప్పుడు ఏకంగా రెండు సినిమాలు ఆమె ఖాతాలోకి రాబోతున్నట్లు తెలుస్తోంది. అది కూడా ఒకే హీరోతో ఈ రెండు సినిమాలు చేయబోతోందని టాక్. రాఘవ లారెన్స్ హీరోగా రమేష్ వర్మ శ్రీరామ రక్ష అనే మూవీ ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ ని ఖరారు చేసారంట. తమిళంలో కెఎస్ రవికుమార్ లారెన్స్ తో ఓ మూవీ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం మృణాల్ ఠాకూర్ పేరు పరిశీలిస్తున్నారంట. రెండు సినిమాలని ఒకేసారి సెట్స్ పైకి తీసుకొని వెళ్లాలని లారెన్స్ అనుకుంటున్నారంట. ఇదే జరిగితే ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రయత్నం చేస్తోన్న హీరో, హీరోయిన్ గా లారెన్స్, మృణాల్ ఠాకూర్ నిలిచిపోతారు. గతంలో ఒకే హీరో, హీరోయిన్ ఇలా ఒకేసారి రెండు, మూడు సినిమాలు కలిసి ఏకకాలంలో చేసేవారు. అయితే ప్రస్తుతం ఎవరూ అలాంటి ప్రయత్నం చేయడం లేదు. హీరోయిన్స్ కూడా ఒక సినిమా తర్వాత ఇంకో సినిమా కమిట్ అవుతున్నారు. హీరోలు కూడా సినిమా, సినిమాకి గ్యాప్ తీసుకుంటున్నారు. కాని మృణాల్ ఠాకూర్, లారెన్స్ మాత్రం మళ్ళీ ఒకే సారి రెండు సినిమాలు చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మరి ఇది ఎంత వరకు సాధ్యం అవుతుందనేది చూడాలి

# 'మేజర్' బ్యూటీ చిట్టచివరి సూర్యాస్తమయం

మేజర్ బ్యూటీ సయీ మంజ్రేకర్ హిందీ- తెలుగు పరిశ్రమల్లో అవకాశాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. మేజర్ బ్యూటీ సయీ మంజ్రేకర్ హిందీ- తెలుగు పరిశ్రమల్లో అవకాశాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. అడివి శేష్ సరసన నటించిన పాన్ ఇండియా చిత్రం మేజర్ ఈ బ్యూటీకి మంచి పేరు తెచ్చింది. ఆ తరవాత రామ్ సరసన స్కంధ చిత్రంలో నటించింది. కానీ ఆ చిత్రం ఫ్లాప్ గా నిలవడం తనకు మైనస్



అయింది. గని లాంటి చిత్రంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన డెబ్యూ నాయికగా అడుగుపెట్టినా ఆరంగేట్రం నిరాశపరిచింది. కారణం ఏదైనా సయీకి లక్ ఫేవర్ చేయలేదనే చెప్పాలి. ప్రస్తుతం ఈ బ్యూటీ హిందీ చిత్రసీమపై దృష్టి సారించింది. %ూశ్రీఖఎఖఅఎబ్వ / ాశ్రీుఎవఎ: 1.17% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ ాశ్రీంశీ =ము౦% - బులుగు బ్యూటీ లో కృతి నాటీగా! ఇటీవలే ఓ పంజాబి సింగిల్ లోను సయీ మంజ్రేకర్ భాగమైంది. తదుపరి హిందీలో ఒక పెద్ద ప్రాజెక్ట్ గురించి ప్రకటించేందుకు సిద్ధమవుతోందని తెలిసింది. 2023 ముగింపు.. 31 డిసెంబర్ మిడ్ నైట్ సెలబ్రేషన్స్ లో సయీ కూడా ఫుల్ గా చిల్ చేసింది. 2023లో చివరి సూర్యాస్తమయం సమయంలో ఫోటోషూట్ ను తాజాగా సయీ షేర్ చేసింది. కొండ కోనల్లో పచ్చందాల నడుమ సయీ మంజ్రేకర్ సూర్యాస్తమయాన్ని ఆస్వాధిస్తున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టాప్ లెస్ రెడ్ జీప్ లో సయీ గాగుల్స్ ధరించి రెబలియన్ గా కనిపించింది. మూగ జీవాల సమక్షంలో బర్త్ డే వేడుకలు: ప్రముఖ దర్శకుడు, నటుడు మహేష్ మంజ్రేకర్ కుమార్తె సాయి మంజ్రేకర్ ఇటీవలే తన పుట్టినరోజు వేడుకను జరుపుకుంది. ఈ సందర్భంగా తన నాలుగు కాళ్ల స్నేహితులతో స్పెషల్ డేను సెలబ్రేట్ చేసుకుంది. సయీ పెట్స్ లో గుర్రాలతో ముచ్చట్లాడుతూ కనిపించింది. మూగ జీవులతో ఆప్యాయంగా మాట్లాడింది. రొటీన్ గ్లిట్జ్ అండ్ గ్లామర్‌కు మించిన బంధమిది. సయీ వాటికి ముద్దులు పంచుతూ.. కౌగిలింతలతో స్నేహాన్ని కనబరిచింది. సయీ తన పెంపుడు పిల్లితో ముచ్చటిస్తున్న వీడియో ఆకట్టుకుంది. సయీ గుర్రాన్ని ముద్దాడుతున్న ఫోటో ఆకట్టుకుంది. గుర్రపు స్వారీపై తనకున్న అభిరుచిని మాత్రమే కాకుండా ఈ అద్భుతమైన జంతువులతో తనకు ఉన్న దయగల అనుబంధాన్ని కూడా ఎలివేట్ చేసింది. ప్రముఖ నటుడు-దర్శకుడు మహేష్ మంజ్రేకర్ కుమార్తె అయిన సయీ భారతదేశంలోని వివిధ చిత్ర పరిశ్రమలలో పనిచేశారు. మరాఠీ చిత్రం కక్స్‌పర్శ్ తో బాలనటిగా అరంగేట్రం చేసింది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో బహుభాషా చిత్రం దబాంగ్ 3 లో నటించింది. 2022 లో మేజర్ చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. తదుపరి అజయ్ దేవగన్, టబు తదితరులు నటిస్తున్న ఔరోన్ మే కహా దామ్ థా చిత్రంలో సయీ కథానాయికగా నటించనుంది. ఈ చిత్రానికి నీరజ్ పాండే దర్శకత్వం వహిస్తారు. అయ్యారి తర్వాత 5 సంవత్సరాలలో నీరజ్ దర్శకత్వం వహించిన మొదటి చిత్రమిది. ఈ చిత్రం 20 సంవత్సరాల పాటు సాగే సంగీత ప్రయాణం నేపథ్యంలో రూపొందుతోంది. 2002-2023 మధ్య ఈ మూవీ కథాంశం సాగనుంది